రామాయంపేట మున్సిపల్‌లోని ఓ దుకాణంలోప్రచారం చేస్తున్న చైర్మన్ జితేందర్‌గౌడ్

చిన్నశంకరంపేట: గవ్వలపల్లి గిరిజన తండాలో ప్రచారం చేస్తున్న ఏకే గంగాధర్‌రావు

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలే..

● ఎన్నికల ప్రచారంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ● ఆడబిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి

చిన్నశంకరంపేట/రామాయంపేట/నిజాంపేట, నవంబర్ 28: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని జంగరాయి గిరిజనతండాలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటును ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆగం కావద్దని, బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు వినిమోసపోవద్దని సూచించారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారో, 3 గంటలు కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంతరావు మెదక్ ప్రజలకు చేసింది ఏమి లేదని ఆరోపించారు. ఆడబిడ్డగా నన్ను మరోసారి ఆశీర్వదిస్తే మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు జడ్పీటీసీ మాధవి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, సర్పంచ్‌లు రమేశ్, జ్యోతి పాల్గొన్నారు.

☛ మెదక్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం ఖాయమని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్‌లో పట్టణాధ్యక్షుడు, కౌన్సిలర్లు నాగరాజు, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, మల్యాల కవిత, చంద్రపు శోభ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి ఆఖరిరోజు వేర్వేరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాలను చేపట్టారు. పురపాలికలోని కోమటిపల్లి, పట్టణంలో వ్యాపార సంస్థలు, ఎనిమిదో వార్డులో చైర్మన్ జితేందర్‌గౌడ్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో కృష్ణాగౌడ్, బాలుగౌడ్, ఎస్‌కే హైమద్, స్వరాజ్, యాద శ్రీనివాస్, ఇమ్రాన్, రమేశ్, బీర రమేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

☛ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని గవ్వలపల్లి గిరిజన తండాలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో మండలంలోని సంబంధిత గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతున్నదని నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనర్సింహులు అన్నారు. మంగళవారం నిజాంపేటలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేశారు. డమ్మీ ఈవీఎంతో కారు గుర్తుకు ఓటు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు.

చిన్నశంకరంపేట: జంగరాయి గిరిజన తండాలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట: సంగాయపల్లిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు

నిజాంపేటలో ఇంటింటికీ డమ్మీ ఈవీఎంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ అనూష

మున్సిపల్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న చైర్మన్ జితేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

రామాయంపేట బీసీకాలనీలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు

అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

● జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్

మెదక్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా సోమవారం అర్ధరాత్రి జిల్లాలోని వివిధ గ్రామాల్లో జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ ఐఆర్ఎస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని పాపన్నపేట మండలంలోని నార్సింగి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ను, మిన్‌పూర్, కుర్తివాడ గ్రామాలను సందర్శించారు. కొల్చారం మండలం రాంపూర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోతాన్‌శెట్‌పల్లి, అప్పాజిపల్లి గ్రామాలను సందర్శించి ఎన్నికల విధానాలను, ఎన్నికల పరిస్థితులను గమనించారు. ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ల వివరాలు, చెక్‌పోస్ట్‌లో ఉన్న రికార్డ్స్, సీసీ కెమెరాలు రికార్డ్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట: పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎన్నికల పరిశీలకుడు పృథ్వీరాజ్

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

చిన్నశంకరంపేట, నవంబర్ 28: చిన్నశంకరంపేట మండలంలోని మడూర్, వెంకట్‌రావుపల్లి చెన్నాయపల్లి, శాలిపేట, ఖాజాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు పృథ్వీరాజ్ మంగళవారం పరిశీలించారు. పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి పోలీస్ సిబ్బందికి సూచించారు.

చిన్నశంకరంపేట: బీఆర్ఎస్‌కే మద్దతు తెలుపుతున్న రామయపల్లి గ్రామస్తులు

బీఆర్ఎస్‌కే 'రామయపల్లి' మద్దతు

చిన్నశంకరంపేట, నవంబర్28: మండలంలోని రామయ్యపల్లి గ్రామస్తులంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి తమ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా తమ గ్రామస్తులమందరం మద్దతు తెలుపుతున్నామని మంగళవారం తెలిపారు. పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌ఛార్జి రమేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, సర్పంచ్ పోచయ్య పాల్గొన్నారు.

మిలిటరీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న సీఐ లక్ష్మీబాబు

రామాయంపేటలో పోలీసుల కవాతు

రామాయంపేట, నవంబర్ 28: రామాయంపేట పట్టణ, మండలంలోని ప్రజలు తెలంగాణ సాధారణ ఎన్నికలలో పోలీసులకు సహకరించాలని రామాయంపేట సీఐ లక్ష్మీబాబు సూచించారు. మంగళవారం సుమారు 200 మంది ఎస్ఎస్‌బీ పారా మిలిటరీ బలగాలతో శాంతి భద్రతలే లక్ష్యంగా పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం సీఐ లక్ష్మీబాబు మెదక్ చౌరస్తా వద్ద మాట్లాడుతూ.. శాంతి భద్రతలే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని, ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే మీ వద్ద ఉన్న గ్రామ పోలీస్ ఇన్‌చార్జికి ఫోన్ ద్వారా తెలుపాలన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లో రామాయంపేట ఎస్సై.రంజిత్, పారామిలిటరీ బలగాలు, స్థానిక పోలీసులు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకం

చట్టం ముందు అందరూ సమానమే: మెదక్ ఎస్పీ రోహిణిప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్ 28: ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైనదని, ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలో మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, నర్సాపూర్ పట్టణంలో నర్సాపూర్ డీఎస్పీ యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాల బృందంతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల వేళా ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని, చట్టం ముందు అందరూ సమానమే అని ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసే నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నామని, ప్రజలు కూడా తమవంతు సహకారం పోలీసులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో మెదక్ పట్టణ సీఐ వెంకట్, పట్టణ ఎస్సై పోచయ్య, నర్సాపూర్ సీఐ, నర్సాపూర్ ఎస్సై, కేంద్ర బలగాలు రెండు పట్టణాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

పూలే విగ్రహాలకు పూలమాల వేస్తున్న జిల్లా సావిత్రి బాయిపూలే సంఘం అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని, దళిత సంఘాలు

మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే

రామాయంపేట/నిజాంపేట, నవంబర్ 28: జ్యోతిబా పూలే గొప్ప వ్యక్తి అని రామాయంపేట ఉమ్మడి మెదక్ జిల్లా సావిత్రిభాయి పూలే సంఘం అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని అన్నారు. మంగళవారం రామాయంపేటలోని మెదక్ చౌరస్తా వద్ద జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి 153వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. నిజాంపేటలోని నూతన బస్టాప్ వద్ద మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో నిర్వహించి, నివాళులర్పించారు.